సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

క్లుప్తంగా

అల్ఫా ఒమేగా చర్చిలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

మడికొండ: కాజీపేట మండలం మడికొండ ఎస్సీ, బీసీ కాలనిలోని 16వ అల్ఫా ఒమేగా ప్రార్థన మందిర ప్రతిష్ఠ పండుగలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, వస్కుల శంకర్, కడమంచి సాయిలు, ఫాదర్ జాన్ మార్కేండయ్య, స్థానికులు విజయ్, లింగమూర్తి, రఘుచందర్, నవీన్ యాదవ్, వినయ్, అప్పి, చంటి, స్థానికులు పాల్గొన్నారు.

పట్టణంలో ఆకస్మిక తనిఖీలు

కాజీపేట: పట్టణ పురవీధుల్లో ఆదివారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌లతో పాటు ప్రధాన కూడళ్లు, కాలనీల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ఆపి సోదాలు జరిపి కొంత మందిని అదుపులోకి తీసుకుని విచారించి పంపించారు. ప్రజలు పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్తున్న నేపథ్యంలో చోరీలు జరిగే అవకాశం ఉన్నందున బీట్ కానిస్టేబుల్స్‌తో పాటు బ్లూకోర్ట్ సిబ్బంది, క్రైం పోలీసులను అప్రమత్తం చేశారు. సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశం మేరకు సీఐ సార్ల రాజు పర్యవేక్షణలో ఎస్సైలు నాలుగు జట్లుగా విడిపోయి తనిఖీలను నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులతో పాటు కార్లను కూడా వదిలి పెట్టకుండా తనిఖీలు చేసి రాత్రి ప్రయాణాలు చేయడానికి గల కారణాలపై వాహనదారులను నిలదీశారు. ఏ ప్రాంతంలో నేరం జరిగిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని లేనిపక్షంలో మీరే ఘటనకు బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఐ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

మేర సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కాజీపేట : మండలంలోని సోమిడి ప్రభుత్వ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం మేర కుల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను సభ్యులు ఆవిష్కరించారు. 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ, మాజీ కార్పొరేటర్ జక్కుల రమ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను సభ్యులకు పంపిణీ చేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు విద్యాసాగర్, అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, శ్యాంసుందర్, సుధీర్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

హసన్‌పర్తి : నగరంలోని అతిథి దివ్యాంగుల కేంద్రంలో ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. హసన్‌పర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ నాగమళ్ల రోజా జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నాగమళ్ల సుధీర్, శ్రీకాంత్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ, సంప్రదాయాలు కాపాడుకోవాలి

● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ: సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని సమ్మయ్యనగర్‌లో మహిళ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ యాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముగ్గులను పరిశీలించి అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం మహిళ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముగ్గుల పోటీలో తౌటం మహేశ్వరి మొదటి బహుమతి, పోతుగంటి సృజన ద్వితీయ బహుమతి, దేవర చంద్రకళ తృతీయ బహుమతి అందుకున్నారు. పోటీల్లో పా ల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ విజయలక్ష్మి, ఎస్.రవళి వ్యవహరించారు.కాంగ్రెస్ పార్టీ హనుమకొండ బ్లాక్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జె.సుధాకర్, ఆర్. నర్సింహా, డి.దామోదర్, అనిల్, ఎస్ పాల్సన్ పాల్గొన్నారు.



హన్మకొండ: విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్

హసన్‌పర్తి: నగరంలోని 55వ డివిజన్ భీమారంలో ఆదివారం కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా పతంగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు మార్క రాజు, డీసీసీ ఉపాధ్యక్షుడు శశిగౌడ్, సీనియర్ నాయకుడు బూర సారంగపాణి, బూర శ్రీకాంత్, అటికం ప్రదీప్‌గౌడ్, బండారి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో పతంగులు పంపిణీ

కాశిబుగ్గ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లక్ష్మిగణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఆదివారం పిల్లలకు పతంగులు, దారం బిండలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వంగరి రాంప్రసాద్ మాట్లాడు తూ ప్రతి ఏడాది సంక్రాంతి రోజున తమ సంఘం ఆధ్వర్యంలో పతంగులు పంపిణీ చేస్తామని తెలి పారు.కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ: పతంగులు పంపిణీ చేస్తున్న సంఘం సభ్యులు

సంప్రదాయాలను కాపాడుకోవాలి

మామునూరు: దేశంలో అంతరించి పోతున్న సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవాలని బీజేపీ నేత, విశ్వనాథకాలనీ అధ్యక్షుడు కర్నె రవీందర్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ కాలనీలో ఆయన చిన్నారులకు పతంగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాకేష్, వరుణ్, హర్షిత్, శృతి, శశాంక్, బన్నీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి త్వరలో మరమ్మతులు



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

కాజీపేట అర్బన్ : 45వ డివిజన్ పరిధి కడిపికొండలోని శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం భవనానికి త్వరలో మరమ్మతులు స్మార్ట్ సిటీ ఫండ్స్‌తో చేపట్టనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. కడిపికొండలో ఆదివారం ఆయన పర్యటించి ఇంట ర్నల్ రోడ్స్, సైడ్ డ్రెయిన్స్‌ను పరి శీలించి త్వరితగతిన పనులు చేపట్టా లని అధికారులకు ఆదేశాలు జారీ చే శారు. ఆయన వెంట కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, 44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత, నర్మెట వెంకటరమణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ ఉన్నారు.

శ్వేతార్కలో ఘనంగా గోదాదేవి కల్యాణం

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్యక్షేత్రం ఆవరణలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వేదపండితులు తిరుప్పావై గోదాదేవి-రంగనాయకుల కల్యాణోత్సవ వేడుకలను జరిపించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణశర్మ, మహతి దంపతులు వధూవరుల పక్షాన నిలబడి వివాహ తంతు నిర్వహించారు. పండితులు దయాకరస్వామి పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులకు అన్నపూర్ణకేంద్రంలో ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఐనవోలు వెంకటేశ్వర్లుశర్మ, ఆలయ పరిపాలన అధికారి సాయికృష్ణశర్మ, ఆలయ ఇన్‌చార్జ్ హరిపురం సునంద, రవీంద్రనాథ్, గంగుల రాజిరెడ్డి, ఆలయ మేనేజర్ రవి, పీఆర్వో మణిదీప్, పాల్గొన్నారు.



కాజీపేట : శ్వేతార్క ఆలయంలలో గోదా కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హన్మకొండ అర్బన్ : నగరంలోని హంటర్‌రోడ్డు నందిహిల్స్ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో ధనుర్మాస కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ దొంతి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గోదాదేవి-రంగనాయకుల కల్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్యాంసుందర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, సంకుమార్ రెడ్డి, కాలనీ పరపతి సంఘం చైర్మన్ మనోహర్ రావు, మనుజేందర్‌రెడ్డి, తుమ్మ సరోత్తంరెడ్డి, గొంది జగన్‌మోహన్‌రెడ్డి, మధుపాల్‌రావు,శ్రీనివాస్, పురోహితులు రంగనాథాచార్యులు, పాల్గొన్నారు.

సనాతన సంప్రదాయమే గొప్పది



సంక్రాంతి సంబురాల్లో ఉత్తమ మహిళా బహుమతి అందుకుంటున్నశిరీష

వరంగల్: సంప్రదాయాల కంటే సనాతన సంప్రదాయమే గొప్పదని శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపిచంద్ అన్నారు. ఆదివారం ములుగురోడు సమీపంలోని సప్తగురుధామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు పిల్లలు పురుషులు, సనాతన సంప్రదాయంలో దుస్తులధారణ చేయడమే కాకుండా అందరూ కూడా సనాతన ధర్మాన్ని ఆచరించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉత్తమ మహిళా కార్యక్రమంలో జె.శిరీషకు మొదటి బహుమతి రూ.10,116, రెండో బహుమతి, టీ.భావన రూ.5,116, మూడో బహుమతి సీహెచ్.జ్ఞానకుమారి రూ.2,116 అందజేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి జి.దివ్య రూ.3,116, రెండో బహుమతి లావణ్యకు రూ.2,116, మూడో బహుమతి రూ.అనూష రూ.1,116 అందజేశారు. అలాగే ఉత్తమ సంప్రదాయ దుస్తులధారణలో మహిళలు మొదటి, రెండు, మూడు బహుమతలను అందించారు. కార్యక్రమంలో సుమారు 1000 మంది పాల్గొన్నారు.ట్రస్టీలు బండారు సాయినారాయణ, మాదారపు సదాశివుడు, లాయక్ అహ్మద్, గందే ఉమాశంకర్, సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన ఎన్ఎంఏ ప్రతినిధులు

హన్మకొండ అర్బన్/మామునూరు : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఎన్ఎంఏ అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్, సెక్రటరీ డాక్టర్ మైదం రాజు, అడ్వైజర్స్ మోహన్‌రావు, జగదీశ్వర్ ప్రసాద్, సభ్యులు దుర్గాప్రసాద్, అరుణ్, సురేష్, ప్రశాంత్, ఉషారాణి, హరికృష్ణ, రాజు, పుట్ట మహేందర్, కాంగ్రెస్ నాయకులు అనిల్, తదితరులు ఉన్నారు.



మామునూరు: వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు పుష్పగుచ్ఛంఅందజేస్తున్న వైద్యులు

కొనసాగుతున్న సంక్రాంతి శోభ



కాజీపేట : తరాలపల్లిలో గంగిరెద్దుల ఆటపాటలు



మామునూరు: వేసిన ముగ్గుతో చిన్నారి



రాంనగర్‌లో ముగ్గు వేస్తున్న యువతి

కాజీపేట: పట్టణ ప్రాంతంతో పాటు శివారు గ్రామాల్లో సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రతి ఇంటి ముందు మహిళలు ముగ్గులతో అలరిస్తున్నారు. కాలనీల్లో తెల్లవారు జాము నుంచే ఇంటి ముందుకు వస్తున్న గంగిరెద్దుల సందళ్లు పిల్లల్ని అలరిస్తున్నాయి. వేలేరు మండలం మద్దెగూడేనికి చెందిన గంగిరెద్దుల వారు పట్టణంలో సందడి చేస్తున్నారు.

ముంగిట్లో గొబ్బెమ్మలు, ముగ్గులు

ఖిలా వరంగల్: వరంగల్ నగరం, పల్లెల్లో ముంగిళ్లను మురిపించే ముత్యాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. భోగి పండుగ ఆదివారం బంధువుల సందడితో సంబురాలు అంబరాన్నంటింది. ఇంటి ముంగిట్లో రంగవల్లులతో కళకళలాడింది. మహిళలు ఆకర్షణీయమైన ముత్యాల ముగ్గులు వేయగా చిన్నారులు ముగ్గుల ఎదుట ఫొటోలు దిగి సంతోషంగా గడిపారు.

మల్లికార్జుని పాదాలకు ప్రత్యేక పూజలు

మామునూరు: చారిత్రక ప్రసిద్ధి చెందిన పుట్టకోటపై శ్రీమల్లికార్జునస్వామి పాదాల గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. సంక్రాంతి సందర్భంగా ఐనవోలు శ్రీమల్లికార్జున్‌స్వామి జాతర బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో సింగారం గ్రామ పరిధి పుట్టకోటపై శ్రీమల్లికార్జునస్వామి పాదాలకు ఐనవోలు దేవస్థానం మాజీ డైరెక్టర్ సోనబోయిన సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం పూజలు వైభవంగా నిర్వహించారు. తిమ్మాపురం, మామునూరు, సింగారం, కొండపర్తి, ముల్కలగుడెం, తదితర గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారి పాదాలను దర్శించుకుని పూలు, పండ్లను సమర్పిస్తూ, మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాకతీయుల రాజులు పుట్టకోటపై పాదాల గడిని నిర్మించినట్లుగా చరిత్ర చెబుతుందన్నారు. పాదాల గుడినుంచి ఐనవోలు శ్రీమల్లికార్జున ఆలయ గర్భగుడిలోకి ప్రత్యేక సొరంగమార్గం ఉందన్నారు. ఇటీవల కాలంలో పుట్టకోట పూర్తిగా ధ్వంసం కావడంతో సొరంగమార్గం మట్టిలో కూరుకుపోయిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుర్రాల సమ్మిరెడ్డి, ఇట్టబోయిన రాజు, తాడెం అనిల్, కాగితాల తిరుపతి పాల్గొన్నారు.

చెరువు కట్టపై భోగి మంటలు

హసన్‌పర్తి: భోగి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాకర్స్ హసన్‌పర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్టపై తెల్లవారుజామున పెద్ద ఎత్తున భోగి మంటలు వెలిగించి, కర్రలు, ఇతర వస్తువులు అందులో వేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, మాజీ అధ్యక్షుడు రాంచెంద్రారెడ్డి, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గోపాలపురంలోని వైష్ణవి ఫ్రెడ్ అపార్ట్‌మెంట్‌లో భోగి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.

వాహనదారుడికి గాయాలు

కాజీపేట: హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు చూపిన అత్యుత్సాహం ఓ వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి హనుమకొండ వైపు వస్తున్న ద్విచక్ర వాహనదారుడిని చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ఆపడానికి యత్నించగా భయంతో వాహనాన్ని ఆపకుండా ముందుకు వెళ్లాడు. ద్విచక్ర వాహనదారుడిని గుర్తించి పట్టుకోవాలని సెట్‌లో చెప్పగా అశోకా జంక్షన్ ఏరియాలో ఉన్న కానిస్టేబుల్ వాహనాన్ని అడ్డగించి వాకిటాకితో తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. జరుగుతున్న తతంగాన్ని చూసిన మిగతా వాహనదారులు ట్రాఫిక్ పోలీసులను రక్తం వచ్చేలా ఎలా కొడుతారంటూ నిలదీయడంతో వాగ్వివాదం జరిగింది. దీంతో అశోకా చౌరస్తాలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాడికి పాల్పడిన కానిస్టేబుల్‌పై విచారణ జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటన చోటుచేసుకోకుండా చూడాలని వాహనదారులు డిమాండ్ చేశారు.

రామకోటి రాసిన సహృదయ ఆశ్రమ వృద్ధులు



కాజీపేట: నగరంలోని 61వ డివి జన్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని సహృదయ అనా థ వృద్ధాశ్రమంలో సేద తీరుతున్న వృద్ధులతో రామకోటిని రా యించి కా జీపేట రామాలయంలో సమర్పించారు. ఆశ్రమ నిర్వాహకురాలు ఎండి.యాకూబీ ఆశ్రమంలో ఎంతో కాలంగా ఉంటున్న 50 మంది వృద్ధులతో రామకోటిని పూర్తి చేయించారు.

రేపు న్యూస్ పేపర్ ఏజెంట్ల సభ



సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ సౌకర్య సంక్షేమ పథకాల సాధన కోసం మొదటి మహాసభను నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు పుప్పు రాజేందర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభలో రాష్ట మంత్రులు, వివిధ రాష్ట్రాల న్యూస్‌పేపర్స్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, తెలంగాణలోని అన్ని పత్రికల కంపెనీ ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఏజెంట్స్, పేపర్‌బాయ్స్, హాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. గూడూరు వేణుప్రసాద్, బోడ ప్రసాద్, కుడికాల ప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.